తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
23 అక్టోబర్ 2025









# బంకులో బాగోతం

## బోడుప్పల్‌లో కల్తీ పెట్రోల్ సిండి‘కేటు’

- పెట్రోల్‌తో పాటు నీరు.. నివ్వెరపోయిన ప్రజలు
- బిల్లు అడిగితే ఖాళీ రసీదులే గతి..
- హెచ్‌పీ సేల్స్ అధికారులు, యాజమాన్యం కుమ్మక్కు?
- రాజకీయ నాయకుల అండదండలతో పెట్రేగుతున్న నిర్వాహకులు

**బోడుప్పల్, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** హిందుస్థాన్ పెట్రోలియం బంక్‌లో పెట్రోల్ స్థానంలో నీరు నింపిన బాగోతం బయటపడింది. నివ్వెరపోయిన స్థానికులు ఈ చేదు నిజాన్ని జీర్ణించుకోలేక ఆందోళనకు దిగడం సామాన్యుల ఆర్థిక భారాన్ని తెలియజేసింది. ఒకవైపు వాహనాలు దెబ్బతినడం, మరోవైపు కల్తీతో ఎక్కువగా ఇంధన వాడకం.. వెరసి పేద, మధ్యతరగతి ప్రజానీకం చితికిపోతున్నారు. అయితే ఈ దందా వెనుక అధికారులు, రాజకీయ నాయకుల అండదండలున్నాయనే భరోసాతో బంకు నిర్వాహకులు కల్తీ బాగోతాలకు తెరలేపుతున్నట్టు తెలుస్తోంది.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ రోడ్డుపై ఉన్న జై శ్రీరాం ఫీల్లింగ్ హిందుస్థాన్ పెట్రోలియం బంక్‌లో పెద్ద ఎత్తున కల్తీ బయటపడింది. సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన ప్రవీణ్ కుమార్ ఆ బంకులో పెట్రోల్ పోయించాడు. అక్కడినుంచి కొన్ని మీటర్లు మాత్రమే వెళ్లిన బుల్లెట్టు బంకు బయట ఆగిపోయింది. అనుమానంతో పెట్రోల్ తీసి చూడగా.. అందులో నీళ్లు కనిపించాయి. ఇదేమని ప్రశ్నించడంతో బంక్ యాజమాన్యానికి బాధితుడికి మధ్య వాగ్వాదం తలెత్తింది. బాధితుడు 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాజీవ్ కాలనీకి చెందిన సుమారు వందమంది యువకులు పెట్రోల్ బంక్‌కు చేరుకుని నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న ఈ బంకులో కల్తీ అమ్ముతున్నారని ఆరోపించారు. బిల్లులు అడిగినా ఖాళీ రసీదులు ఇస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో పోలీసులు సహా కొందరు స్థానిక నాయకులు రంగప్రవేశం చేసి ఇరువర్గాల మధ్య ఒప్పందం చేసినట్టు తెలిసింది. నిర్వాహకులు తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పినట్టు సమాచారం.

### బంకుల్లో కల్తీ మాయ.. చిప్‌లతో ‘చోరీ’

బోడుప్పల్ రహదారుల్లో ఉన్న చాలాచోట్ల కల్తీ ఇంధనం విక్రయిస్తున్నట్టు, కొన్ని బంకుల్లో డిజిటల్ చిప్‌లతో మీటర్‌లను మాయ చేస్తున్నట్టు, లీటర్‌కి కేవలం 800 మిల్లీలీటర్లు మాత్రమే వస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు విషయాలు బయటపడగానే సారీ అంటూ తప్పించుకుంటున్నట్టు మండిపడుతున్నారు. వారం క్రితం పక్కనే ఉన్న విధ్యుత్ సబ్ స్టేషన్‌లో పని చేసే అపరేటర్ హరీష్ పెట్రోల్ పోసుకుని విధులకు వెళ్లగా బైకు మొరాయించింది. బంక్ యజమాన్యాన్ని నిలదీస్తే రిపేర్ చేయించాడు. తాజాగా రాజీవ్‌నగర్ యువకుడికి కూడా ఇదే అనుభవనం ఎదురుకావడంతో బంక్ యజమానులు.. అధికారులు, నాయకుల ప్రోద్బలంతో తప్పించుకున్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనలపై హిందుస్తాన్ పెట్రోలియం ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలకూ పూనుకోకపోవడం గమనార్హం.






## లడ్డూ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం

**హైదరాబాద్, (జనంసాక్షి) :** కాచిగూడ చెప్పల్ బజార్‌లో లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవుల ఆత్మగౌరవ ప్రతీక సదర్ సమ్మేళనం అని అన్నారు. తరతరాల నుంచి సాంప్రదాయకంగా వస్తున్న ఈ సదర్ కార్యక్రమాన్ని యాదవులు ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల వెల్లువలు చాటేలా సదర్ వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. యాదవ సోదరులు సహకారంతో పండుగను విజయవంతం చేశామని లడ్డూ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.



## మేడ్చల్ జిల్లాలో తహసీల్దార్ల భారీ బదిలీలు

**ఘట్కేసర్, అక్టోబర్ 22 (జనం సాక్షి):** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో భారీ స్థాయిలో తహసీల్దార్ల బదిలీలు జరిగాయి. కూకట్‌పల్లి, మల్కాజ్‌గిరి, ఆల్వాల్, మేడ్చల్ మండలాల తహసీల్దార్లను మినహాయించి, మిగతా అన్ని మండలాల తహసీల్దార్లు స్థానచలనం చెందారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో ఇంత పెద్ద సంఖ్యలో బదిలీలు జరగడం ఇదే మొదటిసారి. చాలా కాలంగా పలువురు తహసీల్దార్లు బదిలీల కోసం వినతులు సమర్పిస్తూ వస్తున్నారు. గత కలెక్టర్లెవరూ ఈ స్థాయిలో బదిలీలకు సాహసించలేదు. ప్రస్తుత కలెక్టర్ మనో చౌదరి నిర్ణయంతో బదిలీలు కోరుకున్న తహసీల్దార్లకు ఉపశమనం లభించింది. వీరందరినీ డిప్యూటేషన్ ప్రాతిపదికన బదిలీ చేశారు. షామీర్‌పేట్ ఉప తహసీల్దార్ పీ. సంయుక్తకు ఎఫ్ఏసీ కింద తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు.




బదిలీ అయిన తహసీల్దార్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: టి. వాణి రెడ్డి ఉప్పల్ నుంచి బాచుపల్లి, ఫూల్ సింగ్ చౌహాన్ బాచుపల్లి నుంచి ఉప్పల్, ఎంఏ మదిన్ దుండిగల్ నుంచి హెచ్-సెక్షన్ కలెక్టరేట్, కృష్ణ చైతన్య సీసీఎల్ఏ నుంచి మేడిపల్లి, పీ. సుజాత డీఏఓ కీసర నుంచి డీ-సెక్షన్ కలెక్టరేట్, ఎస్.ఎం. హసీనా మేడిపల్లి నుంచి డీఏఓ కీసర, పీ. యాదగిరి రెడ్డి షామీర్‌పేట్ నుంచి కీసర, బైరెడ్డి రాజేష్ హెచ్-సెక్షన్ కలెక్టరేట్ నుంచి కాప్రా, బీ. చంద్రశేఖర్ డీ-సెక్షన్ కలెక్టరేట్ నుంచి ఘట్కేసర్, యూ. అశోక్ కుమార్ కీసర నుంచి కుత్బుల్లాపూర్, వెంకట నరసింహారెడ్డి మూడుచింతలపల్లి నుంచి సీ-సెక్షన్ కలెక్టరేట్, డీ.ఎస్. రజిని ఘట్కేసర్ నుంచి ఈ-సెక్షన్ కలెక్టరేట్, టీ. సుచరిత కాప్రా నుంచి మూడుచింతలపల్లి, రాజేశ్వర్ రెడ్డి ఈ-సెక్షన్ కలెక్టరేట్ నుంచి దుండిగల్‌కు బదిలీ అయ్యారు.

## ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేటు ఉద్యోగి ఆత్మహత్య



**ఉప్పల్ అక్టోబర్ 22 (జనంసాక్షి):** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరేసు కొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉప్పల్ పోలీసుల ప్రకారం.. గణేష్ నగర్ కు చెందిన మట్టేవాడ మురళి మోహన్(47) కథనం ప్రైవేటు ఉద్యోగి. అతడి భార్య అనారోగ్యంతో బాధపడుతుంది. ఆర్థిక ఇబ్బందులతో మురళి అర్ధ రాత్రి దాటాక ఇంట్లోనే ఫ్యాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భారీగా తహసీల్దార్ల బదిలీలు

**ఉప్పల్ అక్టోబర్ 22 (జనంసాక్షి):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పెద్ద మొత్తంలో తహసీ ల్దార్లు బదిలీ అయ్యారు. జిల్లాలోని కూకట్పల్లి, మల్కాజి గిరి, అల్వాల్, మేడ్చల్ తహసీల్దార్లకు తప్ప మిగతా అన్ని మండలాల తహసీల్దార్లకు స్థాన చలనం కలిగింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో ఇంత పెద్దమొత్తంలో తహసీల్దార్లను బదిలీ చేయడం ఇదే తొలిసారి. దీనికి ప్రధాన కారణం చాలా మంది తహసీల్దార్లు చాలా కాలంగా బదిలీలను కోరుతూ వచ్చారు. గతంలో ఉన్న కలెక్టర్లు ఎవరూ ఈ సాహసం చేయలేదు. ప్రస్తుత కలెక్టర్ మనుచౌదరి నిర్ణయంతో స్థానచలనం కోరుకుంటున్న తహసీల్దార్లకు ఉపశమనం కలిగింది. వీరందరినీ డిప్యూటేషన్ ప్రాతిపదికన బదిలీ చేశారు. శామీర్పేట్ ఉపతహసీ ల్దార్ పి. సంయుక్తకు ఎఫ్ఏసీ కింద తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు. ఉప్పల్ తాసిల్దార్ వాణిరెడ్డిని బాచుపల్లి కి ... పూలే సింగ్ చౌహాన్ బాచుపల్లి తాసిల్దార్ నుండి ఉప్పల్ కి బదిలీ చేశారు.

## ఘనంగా సీతారామాంజనేయ స్వామి

### 15వ వార్షికోత్సవం


వేముల మమత మహేష్ గౌడ్



**ఘట్కేసర్, అక్టోబర్, 22 (జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం 15వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో హెూమం, అభిషేకాల తో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వార్షికోత్సవ కార్యక్రమాలకు దేవాలయ వ్యవస్థాపకులు, చైర్మన్, మాజీ సర్పంచ్ వేముల మమత మహేష్ గౌడ్ హెూమం, అభిషేకం లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నానావత్ రూప్ సింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ లు వేముల సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వేముల రాజు గౌడ్, మాజీ వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, మండల కృష్ణ గౌడ్, వేమన శంకర్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, నాయకులు వేముల మహేశ్వర్ గౌడ్, వేముల కుమార్ గౌడ్, మంతెన సాయి రెడ్డి, వేముల ప్రకాష్ గౌడ్, పృథ్వీరాజ్ గౌడ్, కట్కూరి భాను గౌడ్, కట్కూరి శ్రావణి గౌడ్, మంగ, వేముల మణిశరణ్ గౌడ్, దేవాలయ అర్చకులు, దేవనూరి రాజేశ్వర శర్మ, గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి ని

### కలిసిన వినోద్ జాదవ్



**దోమ అక్టోబర్ 22 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రం లోని ఎస్.గార్డెన్‌లో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థా పకులు వినోద్ జాదవ్ పాల్గొన్నారు. దోమ ఎస్సై వసంత్ జాదవ్ పిలుపు మేరకు వినోద్ జాదవ్ రక్తదాన శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి ని కలిసిన వినోద్ జాదవ్ ను ఎస్పీ అభినందించారు. రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడగల అత్యున్నత సేవ అని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు.

# ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న రైతులు





- ప్రాణాలైనా ఇస్తాం కానీ భూములు ఇచ్చేది లేదు
- అధికారులకు తెగేసి చెప్పిన మొండి గౌరెల్లి రైతులు

**యాచారం, అక్టోబర్ 22 (జనంసాక్షి):** ఆర్డీవో, రెవెన్యూ అధికారులు, గో బ్యాక్ అంటూ భూ సేకరణకై అభిప్రాయ సేకరణ సభలో రైతులు గ్రామస్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసుల బందోబస్తు మధ్యన మొండి గౌరెల్లి లో భూసేకరణకై అధికారులు అభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. 19, 68, 127 సర్వే నెంబర్లలో 821 ఎకరాల పట్టా, అసైన్మెంట్ భూసేకరణ కోసం ఆర్డీవో అనంతరెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప రైతుల గ్రామస్తులకు కలిసి సమావేశం నిర్వహించారు. మొదటినుంచి సభను రైతులు, గ్రామస్తులు సభలో నినాదాలు చేస్తూ భూ సేకరణకై అధికారులు గ్రామానికి రావద్దని రైతులు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంతకుముందే భూసేకరణకై రైతులంతా పెద్ద ఎత్తున అందరూ చేపట్టి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పారిశ్రామిక పార్కు కోసం గ్రామంలో ఉన్న భూముల్ని ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేది లేదని కరాకండిగా చెబుతూనే రైతులంతా గ్రామస్తులంతా మూకుమ్మడిగా సభను బహిష్కరిస్తున్నామని తెగేసి చెప్పారు. ఏళ్ల తరబడిగా గ్రామంలో ఉన్న భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నామని అర్ధాంతరంగా ఇప్పుడు భూములు సేకరిస్తామని చెప్పడం రైతుల పొట్ట కొట్టడమే అన్నారు. ఉన్నఫలంగా భూములను తీసుకుంటే బతకడం ఎలాగని రైతులు మండిపడుతూ అధికారుల్ని నిలదీశారు. దీంతో చేసేది ఏమీ లేక అధికారులు సభ నుంచి వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మర్పల్లి అంజయ్య యాదవ్,బండిమీద కృష్ణ, మేకల యాదగిరిరెడ్డి, తాండ్ర రవీందర్, ప్రవీణ్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ


### వ్యవసాయ విస్తరణ అధికారి పీ. శ్రీపతి రెడ్డి



**కొడంగల్ ,అక్టోబర్ 22 (జనంసాక్షి):** కొడంగల్ జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద పప్పు దినుసులు (NFSM - Pulses) కొడంగల్ మండలం రుద్రారం క్లస్టర్ కింద మొత్తం విత్తనాల కేటాయింపు 5.5 క్వింటాళ్లు సంచుల (బస్తాల) సంఖ్య: 22 ఒక్కో సంచి బరువు: 25 కిలోలు మొత్తం ధర: ?2500 రైతు చెల్లించాల్సిన మొత్తం (50% సబ్సిడీ తర్వాత): ?1250 పంపిణీ చేయడం జరిగిందని ఏఈఓ శ్రీపతి రెడ్డి తెలిపారు. విత్తనాల పంపిణీ స్థలం: ఏడిఏ కార్యాలయం, కొడంగల్ (రుద్రారం క్లస్టర్‌కు చెందిన రైతులకు మాత్రమే) రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు: పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ రూ.1250 నగదు ప్రతి సంచికి దయచేసి అందుబాటులో ఉన్న విత్తనాల పరిమితి (22 సంచులు మాత్రమే) కారణంగా, ముందుగా వచ్చే రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు ఏఈఓ దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేయని కంప్యూటర్లు

**మర్పల్లి అక్టోబర్ 22 (జనంసాక్షి):** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలని కంప్యూటర్లను సరఫరా చేసింది. నేటి సమాజంలో కంప్యూటర్ వాడడంలో ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం. కానీ కొన్ని ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్లను సరఫరా చేసిన, వాటి ఆపరేటర్ నియమించకపోవడంతో అవి మూలన పడుతున్నాయి. మండల పరిధిలోని కొత్లాపూర్, తదితర పాఠశాలలో కంప్యూటర్ క్లాసులు జరగడం లేదు. ఇప్పటికైనా ఉన్నత విద్యాధికారులు స్పందించి పాఠశాలలోని కంప్యూటర్లకు మరమ్మత్తులు చేయించి ఆపరేటర్ నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## సదర్ సమ్మేళనంలో పాల్గొన్న

### మధుయాష్కిగౌడ్



**హయత్ నగర్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** హయత్ నగర్ లో యాదవ సదర్ సమ్మేళనం, ఉత్సవాలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ హాజరయ్యారు. దున్నపోతుల విన్యాసాలు అందరినీ ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా పశు సంపదను ప్రదర్శిస్తూ యాదవ సోదరులు సదర్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ సాంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలని అన్నారు. హయత్‌నగర్‌లో చేపట్టనున్న శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి అన్ని విధాలుగా తన సహకారం అందిస్తానని వారు అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, గజ్జి శ్రీనివాస్ యాదవ్, నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, గజ్జి మహేష్ యాదవ్, ఉగాది బాలు, ఉగాది శివ, తాటిచెట్టు శ్రీకాంత్ గౌడ్, ప్రకాష్, మనోజ్, మాడుగుల చరణ్ గౌడ్, మాడుగుల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్పేట్‌లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



**రాజేంద్రనగర్,అక్టోబర్ 22 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం షేక్‌పేట డివిజన్‌లో మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో బూత్ వారీగా నాయకులు, కార్యకర్తలు భారీగా ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు జిషాన్, జమీల్, రమేష్, సంపత్, శ్రీకాంత్, భాను చందర్, అశోక్ తిరుపతి, బిందు, అనూష, అంజలి, ఆరీఫ్ మొహమ్మద్, సుమనళిని, రేఖ, దేవి ప్రీయ, రాములు, కృష్ణా, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం

- తలకొండపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి అక్టోబర్ 22(జనంసాక్షి):** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు .రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములో బుధవారం పోతుగంటి మాధవి,పోతుగంటి సిద్దమ్మ,నూకం నర్సమ్మ,లకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పదేండ్ల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మనీ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయినా లబ్ధిదారులకు రూ,5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజకు ముందు మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మంజూరైన ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిండింగ్ పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, సీనియర్ నాయకులు కాకి కృష్ణ,ఆవాంచ నరసింహారెడ్డి,రవీందర్ యాదవ్, డిగ్రీ కృష్ణ,బొల్ల యాదగిరి,పెరుమండ్ల రమేష్,పోతుగంటి గణేష్, ఆరిఫ్, జనార్దన్ రెడ్డి,పాండు,మీసేవ మల్లేష్,శేఖర్,సురేష్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలు యాదవ సమాజ మూలాలకు గుర్తు, సుస్థిర స్థానానికి దోహదం

### తోటకూర వజ్రేష్ యాదవ్



**ఘట్కేసర్, అక్టోబర్, 22 (జనంసాక్షి):** మేడ్చల్ నియోజకవర్గం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ యాదవ్ సంఘం అధ్యక్షులు బుచ్చి యాదవ్ ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి గుడి ప్రాంగణంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి ఐక్యతే మూలధనం. యాదవ్ సామాజిక సంఘాలు చేపడుతున్న ఈ విధమైన కార్యక్రమాలు మన మూలాలను గుర్తు చేస్తూనే, సమాజంలో సుస్థిర స్థానం ఏర్పరచడానికి దోహదపడతాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ పీర్జాదిగూడ మేయర్లు తోటకూర అజయ యాదవ్, అమర్ సింగ్, మేడ్చల్ నియోజకవర్గం బి - బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నానక్ నగర్ లో సిపిఎం పార్టీ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**యాచారం,అక్టోబర్ 22, (జనంసాక్షి):** నానక్ నగర్ గ్రామ శివారు వరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి కొనసాగుతున్న చెట్ల తొలగింపు కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి ఫార్మా సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పర్వీక్షించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ చేస్తున్న ఈ కార్యక్రమం చాలా గొప్పది అని కొనియాడారు.గ్రామ పరిసరాల్లో జరుగుతున్నా ప్రమాదలను అరికట్టే దిశలో పార్టీ నాయకులు పని చేయడం అభినందనీయమని అన్నారు. రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారణ జరిగిందని,రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కట్టెల కృష్ణ, కొప్పు రాములు, చల్ల కృష్ణ రెడ్డి, గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సంగేమ్ మహేందర్ కందుకూరి బుచ్చయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బొంరాస్ పేట,అక్టోబర్ 22 (జనంసాక్షి):** బురాన్పూర్ సబ్స్టేషన్, లోని బురాన్పూర్,మదనపల్లి,మదనపల్లి తండా,సాలిండాపూర్ గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మరమత్తుల కారణం గా మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు నిలిచిపోయే అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## తన కుమారుని వివాహానికి హాజరుకావాలని వివాహ పత్రిక.

## ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు



**తాండూరు అక్టోబర్ 22(జనంసాక్షి):** తన కుమారుని వ్యూహానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు వివాహ శుభ లేక అందజేసి ఆహ్వానించారు. బుధవారం హైదరాబాద్లోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు కలిసి వివాహ పత్రికను అందజేశారు. వచ్చే నెల జరగబోయే తమ కుమారుని వివాహానికి హాజరు కావాలని పైలెట్ రోహిత్ రెడ్డిని ఆహ్వానించారు.తప్పక హాజరవుతానని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## అమరవీరుల సంస్మరణార్థం రక్తదానం

**రాజేంద్రనగర్,అక్టోబర్ 22 (జనంసాక్షి):** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం బుధవారం ఘనంగా నిర్వహించారు. అమరవీరుల త్యాగానికి స్మారకంగా సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. పెద్ద షాపూర్, ముచ్చింతల్, చిన్న గోల్కొండ, సుల్తాన్ పల్లి, శంకరాపురం గ్రామాల ప్రజలు, వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 61 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ధ్రువపత్రాలను ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.




## శివ భక్తులకు కార్తీక మాసం ఎంతో ప్రాముఖ్యమైనది

### కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22 (జనంసాక్షి) :** కార్తీక మాసం శివ భక్తులకు ఎంతో పవిత్రమైనదని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బుధవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని మగ్గం నగర్ లో గల శివాలయంలో కార్పొరేటర్ జగన్ (గురుస్వామి) ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో శివ మాలలను ధరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం మొదటి రోజున శివ మాలలు ధరించి 41 రోజు పాటు దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకోనున్నట్లు తెలిపారు. 41 రోజులు కఠినంగా మేము నిష్ఠలు ఆచరించడం వలన భక్తితో పాటు ఆరోగ్యం లభిస్తుందన్నారు. 41 రోజు తర్వాత కాలినడకన శ్రీశైలం వెళ్లి ఇరుముడిని అప్పగించి దీక్షను విరమించనున్నట్లు తెలిపారు. కుల మతాలకతీతంగా తమతోపాటు కాలినడకలో ముస్లిం సోదరులు సైతం పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. దీక్షకాలం పూర్తి దినాలు మగ్దుమ్ నగర్ లోని శివాలయంలో నిత్య అన్నదానాలు (భిక్ష) నిర్వహించినట్లు తెలిపారు. మాలధారణ చేసుకున్న భక్తులు అన్నదాన (భిక్ష) కార్యక్రమంలో ప్రతినిత్యం పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## విద్యార్థులతో పుస్తకాలు మోపిస్తున్న ఉపాధ్యాయులు



**మర్పల్లి అక్టోబర్ 22 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రెండో దఫా పుస్తకాలను పంపిణీ చేస్తుంది. బుధవారం మర్పల్లి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో రెండో దఫా పుస్తకాలను కార్యాలయంలోనే విద్యార్థులతో సపరేట్గా చేయించి, విద్యార్థులతోనే నెత్తిన పెట్టుకొని మోపిస్తున్నారు. ఉపాధ్యాయిని ఆదేశాలతోనే విద్యార్థులు ఈ పనిని చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఉపాధ్యాయులతో పని చేయించుకొని ఉపాధ్యాయుల పని భారాన్ని తగ్గించుకుంటున్నారు. విద్యార్థులను పుస్తకాలను మోపించడంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక ఆటో మాట్లాడి సరఫరా చేస్తే ఏమవుతుందని ఇలా విద్యార్థులతో పని చేయిస్తే ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు బోధించడంలో శ్రద్ధ వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందేట్లు చర్యలు చేపట్టాలని పలువురు కోరుకుంటున్నారు.

## నూతన గృహప్రవేశంలో డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు అక్టోబర్ 22(జనంసాక్షి):** పెద్దేముల్ మండలం నరసపూర్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి మల్లేశం సాగర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతన గృహప్రవేశంలో నాయకులు, ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్‌సిఎస్‌సి సౌజన్యంతో మెగా ఉచిత రక్తదాన శిబిరం





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ అధికారులు , యువర్ ఫోన్ నాని సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సిఎస్‌సి) సమన్వయంతో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరిగింది. 'రక్తదానం నిర్వహించు - జీవితాలను సంరక్షించు' అన్న నినాదాన్ని భూమికగా చేసుకొని పోలీసు అధికారులు, ఎస్ సి ఎస్ సి ప్రతినిధులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మీడియాకు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరానికి హెచ్డిఎఫ్సి బ్యాంకు ప్రతినిధులు, మెడికవర్ హాస్పిటల్స్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు అనుసంధా నకర్తలుగా ఉండడం జరిగింది. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ బాస్ అవినాష్ మహంతి ముఖ్య అతిథిగా హాజరై ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించారు. మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, ఇతర పోలీసు అధికారులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇలాంటి రక్తదాన శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించి తలసేమియా, బ్లడ్ క్యాన్సర్, హిమోఫిలియా వ్యాధులతోపాటు రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని వారి కోసమే ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉచిత మెగా రక్తదాన శిబిరం ద్వారా మొత్తం 653 యూనిట్ల రక్తదానాన్ని సేకరించడం జరిగిందని రక్త దాతలకు సర్టిఫికెట్లు, ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని సిపి అవినాష్ మహంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ విభాగం డిసిపి సాయి శ్రీ, మహిళా శిశు సంక్షేమ శాఖ విభాగం డిసిపి సృజన కర్ణం, కార్ హెడ్ క్వార్టర్స్ డిసిపి సంజీవ్, ఏడిసిపి షామీర్, హనుమంతరావు, ఏసిపి అరుణ్, సిటిసి వైద్యులు సుకుమార్, సరిత, ఇతర పోలీసు అధికారులు, ఎస్‌సిఎస్‌సి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో యువతకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యం

- సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి



**కడ్తాల్ అక్టోబర్ 22(జనంసాక్షి):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని,దేశ రాజకీయాల్లో యువతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ, డిసిసి అధ్యక్షుల నియామక పక్రియ ఇంచార్జి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు.బుధవారం ఆమనగల్,కడ్తాల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు వంశీచంద్ రెడ్డి,ని టిపిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహా,నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాలతో వంశీచంద్ రెడ్డి,ని సత్కరించారు.ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ..డిసిసి అధ్యక్షుల నియామకం దేశవ్యాప్తంగా సమర్థవంతమైన నాయకులను నియమించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పారదర్శకంగా చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.డిసిసి అధ్యక్షులు నియామకంలో యువత, మహిళలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.అన్ని స్థాయిల్లో కాంగ్రెస్ పార్టీ సామాజిక వర్గానికి కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులను గెలిపించేందుకు నాయకులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు,తదితరులున్నారు.

# ఈ నెల 24న తాండూర్ కు మంత్రి రాక



**తాండూరు అక్టోబర్ 22(జనంసాక్షి):** ఈ నెల 24న శుక్రవారం ఉదయం 11:00 గంటలకు తాండూర్ పట్టణంలోని బైపాస్ రోడ్ సమీపంలో ముదిరాజ్ భవన శంకుస్థాపన కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు యువ జన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మూదిరాజ్ ముఖ్య అతిథిగా హాజర వుతున్నట్లగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రార ంభానికి సిద్ధంగా ఉన్న భవనాన్ని స్థానిక నాయకులుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధ్యాహ్నం 12:30 గంటలకు కోట్‌పల్లి ప్రాజెక్ట్‌లో చేప పిల్లల విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినినీ అభినందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బొంరస్ పేట, అక్టోబర్ 22 (జనంసాక్షి):** మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసరి చంద్రప్ప కుమార్తె సుష్మిత ఇటీవల నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధిం చింది. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం విద్యార్థినినీ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. వైద్య వృత్తిలో రాణించి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి,మల్లికార్జున్, నరసింహనా యుడు, మల్లేష్, ప్రవీణ్,కిష్టప్ప, గుండప్ప,శ్రీనివాస్, వెంకట్ రెడ్డి ఉన్నారు.

# సమస్యలపై బీఆర్ఎస్ నాయకుల పరిశీలన



**రాజేంద్రనగర్,అక్టోబర్ 22 (జనంసాక్షి):** మణికొండ మునిసిపాలిటీ నెక్నంపూర్ పరిధిలోని గోల్కొండ హిల్స్, గోల్డెన్ వ్యూ కాలనీల సమస్యలను పరిశీలించేందుకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సందర్శించారు. గోల్కొండ హిల్స్ కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, ఎత్తైన ప్రదేశంలో నీటి రిజ ర్వాయర్ నిర్మించాలని స్థానికులు కోరారు. అలాగే గోల్డెన్ వ్యూ కాలనీలో మురుగు నీటి వ్యవస్థ, రహదారులు, పారిశుధ్యం, వీధిదీపాల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# గురుకుల విద్యా పితామహుడు శంకరన్ : మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** గురుకుల విద్యకు పునాదివేసి నేడు విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఎస్. ఆర్ శంకరన్ గురుకుల విద్యా పితామహుడుగా ఆ విద్యా విధానంలో చిరస్థాయిగా నిలిచిపోతారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధి గౌలిదొడ్డి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టిజి స్వెరీస్) బాలికల మరియు బాలుర పాఠశాలలో జరిగిన ఎస్. ఆర్ శంకరన్ 91వ జయంతి వేడుకలలో రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ, కళాశాల ప్రిన్సిపాల్ అంజన్న, కల్పన తో కలిసి మంత్రి అడ్లూరి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా పఏసి చైర్మన్ తోకలిసి మంత్రి మాట్లాడుతూ ఐఏఎస్ అయిన శంకరన్, 'పీపుల్స్ ఐఏఎస్ అధికారి' గా ప్రసిద్ధి పొందారని, గొప్ప ఆర్యభక్షతగల అధికారిగా గుర్తింపునందుకున్నారన్నారు. శంకరన్ హయాంలోనే గురుకుల విద్యా విధానానికి పునాది పడిందని, విద్యా విధానంలో ఇది ఒక గొప్ప మైలురాయిగా ఆయన అభివర్ణించారు. అరికపూడి మాట్లాడుతూ గౌలిదొడ్డి పాఠశాల అభివృద్ధికై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కృషితో వైభవంగా ముందుకు సాగుతుందన్నారు. గౌలిదొడ్డి గురుకుల విద్యాలయం క్రమశిక్షణకు మారుపేరని, విద్యా విలువలకు నిలయంగా మారిందన్నారు. గౌలిదొడ్డిలోని తెలంగాణ సాంఘికసంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ డ్రైనేజి ఔట్ లేట్ సమస్య పరిష్కారానికి ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగినది అని, అతి త్వరలోనే పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి త్వరలోనే పూర్తి చేస్తాం అని గాంధీ తెలియచేసారు. విద్యార్థుల కోసం మౌలిక వసతులను మరింతగా బలోపేతం చేస్తామని, తద్వారా ఇక్కడి విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్రం, దేశం గర్వించేటట్లు ఎదగాలని అరికపూడి ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్నిరకాల మంచి వసతులతోపాటు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి నిర్ణయం తీసుకున్నారని, విద్యార్థుల తరుపున తరుపున రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన విద్య ద్వారా ఉన్నత పౌరులుగా ఎదుగుతారని తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను నెరవేర్చా ల్సిన బాధ్యత వారి పైన ఉందన్నారు. గౌలిదొడ్డి విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాచాలని గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణ, పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- హక రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి అక్టోబర్ 22 (జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వశక్తితో వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో పోచారం గిరేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన హక రైతు సేవ కేంద్రాన్ని బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..యువత స్వయం ఉపాధితో పాటు ప్రైవేటు రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం పరంగా హాక రైతుసేవ కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని,ఈ సెంటర్ల ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులను మార్కెట్ ధరలకే పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, నాయకులు మోహన్ రెడ్డి,ఆవాంచ నరసింహారెడ్డి, యాదగిరి, పాండు, మల్లేష్,గణేష్,రవీందర్,కృష్ణ,రమేష్,సురేష్,కుమార్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దృఢమైన, ప్రజా కేంద్రీకృత పోలీసింగ్

### డీసీపీ డాక్టర్ బి.అనురాధ



**హయత్ నగర్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** హయత్ నగర్ పోలీస్ స్టేషను ఎల్.బి.నగర్ జోన్ డీసీపీ డాక్టర్ బి అనురాధ సందర్శించి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బి అనురాధ మాట్లాడుతూ "దృఢమైన పోలీసింగ్ అనేది చట్ట అమలులో భయం, పక్షపాతం లేకుండా న్యాయంగా వ్యవహరించడం. శాంతి భద్రతలను కాపాడటానికి ప్రతి పోలీస్ అధికారి క్రమ శిక్షణ, నిబద్ధత, నిజాయితీ తో పని చేయాలి" అని వారు అన్నారు. ప్రాథమిక పోలీసింగ్ ను బలోపేతం చేయాలని, బీట్ పహారా, కనిపించే పోలీసింగ్, నిఘా, ఇంటెలిజెన్స్ సేకరణ, అత్యవసర స్పందన, నేర నివారణ, నేర గుర్తింపు, ప్రజా శాంతి భద్రత, సమాజంలో ప్రజలతో సత్సంబంధాలు ముఖ్యమని వారు వివరించారు. స్నేహ పూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజలతో విశ్వాసం, అనుభూతి పెంపొందించాలి. వృత్తి నైపుణ్య పోలీసింగ్ ద్వారా సామర్థ్యం, క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతను ప్రతిబింబించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి నేరాల నివారణ, దర్యాప్తు పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచాలని వారు సూచించారు. పోలీసింగ్ విజయాన్ని కేవలం నేర గణాంకాలతో కాకుండా, ప్రజలలో నమ్మకం, విశ్వాసం, సంతృప్తి ఆధారంగా కొలవాలని వారు తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపేలి
- మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు

**మోమిన్ పేట అక్టోబర్ 22 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు అన్నారు. బుధవారం మోమిన్ పెట్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు విలేకరులతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ లాంటి అనేక పథకాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు.



# ఉపాధి హామీ పనులను కూలీలకు అనుకూలంగా నిర్వహించాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట అక్టోబర్ 22 (జనంసాక్షి) :** గ్రామాల్లో ఉపాధి హామీ పనులను కూలీలకు అనుగుణంగా నిర్వర్తించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మోమిన్ పేట మండల కేంద్రంలో ఉపాధి హామీ 16వ సామాజిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు వ్యవసాయ రంగానికి అనుకూలంగా గ్రామాల్లోని జాబు కార్డులు గల కూలీలకు ఉపాధి కల్పిస్తూ రైతులకు అనుకూలంగా పనులు చేయించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఫీల్డ్ అసిస్టెంట్ ల పై ఆధారపడి ఉందని ఆయన అన్నారు ఉపాధి హామీ పథకం పనుల్లో ఎలాంటి అవకతవకులు జరిగినా సహించేది లేదని ఎలాంటి అవకతవకలు జరిగినా రికవరీ చేయడం ఖాయమని అన్నారు పొలాల గట్టుపై తవ్వే కందకాలు సరి అయిన కొలతలు చేపట్టాలని ఆయన సూచించారు గ్రామాల్లో మట్టి రోడ్లు సిమెంటు రోడ్లు వంటి పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని ఆయన సూచించారు కొన్ని గ్రామాల్లో తప్పుడు నివేదికలు ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్ లపై జరిమానా విధించినట్లు జిల్లా ఎపిడి సరళ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ప్రిసైడింగ్ అధికారి సరళ ఇంచార్జ్ ఎంపీడీవో యాదగిరి రాములు అంబుడ్స్ మెన్ రాములు విజిలెన్స్ వింగ్ భార్గవి ఏపీఓ శంకర్ గౌడ్ డిఆర్పిలు సోషల్ ఆడిట్ బృందం , ఈజీయస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్యుడి అభిమానం

- రంగనాథ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** చేసిన మేలు మరిచిపోరనడానికి ఇదో తారా ? నం. వరంగల్ పోలీసు కమిషనర్‌గా ఉన్నప్పుడు ఏవీ రంగనాథ్ చేసిన మేలు ఓ సామాన్యుడు గుర్తుంచుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పుట్టిన రోజున హైడ్రా కార్యాలయానికి వచ్చి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు జరిగిన న్యాయాన్ని వివరించారు. స్థానిక నాయకుడి కబ్జాల చెర నుంచి తన ప్లాట్‌కు విముక్తి కల్పించారని పేర్కొన్నారు. బైపాస్ సర్జరీ చేసుకుని బెడ్ రెస్టులో ఉన్నప్పుడు ఏవీ రంగనాథ్ ఈ సాయం చేశారన్నారు. తర్వాత తన ప్లాట్‌ను అమ్ముకుని కూతురు పెళ్లి చేశానని సదరు సామాన్యుడు తెలిపారు. వరంగల్‌లోని పైడిపల్లి ప్లాట్స్ కు కబ్జాల నుంచి విముక్తి కల్పించడం వల్ల తనతో పాటు 8 మంది వాటిని అమ్ముకుని పిల్లలకు పెళ్లిళ్లు చేశారంటూ తెలిపారు. ఆ అభిమానంతోనే బుధవారం ఏవీ రంగనాథ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు వరంగల్ నుంచి వచ్చామని చెప్పారు.



### మహిళల సమగ్ర ఆరోగ్యమే

# లక్ష్యంగా ఎస్థెటిక్ డిపార్ట్‌మెంట్ ప్రారంభం

### అపోలో క్రేడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్, జూబ్లీ హిల్స్‌లో తన సేవల విస్తరణ



**హైదరాబాద్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** జూబ్లీ హిల్స్ లోని అపోలో క్రేడిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎస్థెటిక్ డిపార్ట్ మెంట్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ విభాగం మహిళల శరీర ఆరోగ్యం, ముఖ్యంగా అంతర్గత భాగాల ఫంక్షనల్, కాస్మెటిక్ మెరుగుదల కోసం సమగ్ర సేవలు అందిస్తుంది. ఈ కేంద్రంలో ప్రసవానంతర కాలంలో ఎదురయ్యే వజైనల్ లాక్సిటీ, వజైనల్ డ్రైనెస్, పోస్ట్-పార్టం, పెరి-మెనోపాజల్, పోస్ట్-మెనోపాజల్ దశల్లో వచ్చే ఇతర సమస్యలకు ఆధునిక పరిష్కారాలు కలవు. ఈ సేవలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించారు. అత్యంత సురక్షితంగా, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయ ఆధారాలతో కూడిన వైద్య పద్ధతులు ఉంటాయి. ఈ విభాగం ముఖ్య వైద్య సేవలు, క్లినికల్, ఎస్తెటిక్, సర్జికల్, చర్మ వైద్య సేవలు, అధునాతన లేజర్ చికిత్సలు, థెరపీలు కూడా అందించనుంది. మహిళల ఆరోగ్యం, సౌందర్యానికి సమగ్ర సేవలు అందించడం లక్ష్యం. దేశంలో సెక్స్యువల్ వెల్‌నెస్ మార్కెట్ 2032 నాటికి 1.3 బిలియన్ నుంచి 2.4 బిలియన్లు అయ్యే అవకాశం ఉందని అంచనా.ఈ సందర్భంగా అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ "ఈ కాలం మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం అవసరమైన అన్ని రకాల సేవలను అందించడంలో అపోలో పూర్తిగా కట్టుబడి ఉంది. మహిళ జీవితంలోని ప్రతి దశలో, ఆమె మానసిక మరియు శారీరక ఆరోగ్యం కోసం ప్రత్యేకమైన జాగ్రత్తలు అవసరమని మేము బాగా అర్థం చేసుకున్నాము. ఇప్పుడు ఈ సేవలను అపోలో క్రేడిల్ ద్వారా అందించడం ద్వారా, మా సమగ్ర సేవల పరిధిని మరింత విస్తరించుచున్నామన్నారు.

## మనస్థాపంతో పురుగుల మందు తాగి యువకుడు మృతి



**తలకొండపల్లి అక్టోబర్ 22 (జనంసాక్షి):** తల కొండపల్లి మండల పరిధిలోని గౌరీపల్లి గ్రామానికి చెందిన వస్పుల మల్లేష్(27) అనే యువకుడు మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డ సంఘటన చోటు చేసుకుంది.తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లేష్ వృత్తిరీత్యా తుక్కుగూడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ ఉండేవాడని,గత కొన్ని రోజుల నుంచి కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తన తండ్రితో తరచూ గొడవ పడేవాడని తెలిపారు. చివరకు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది ఉండడం వలన జీవితంపై విరక్తి పొంది గత 5 రోజుల క్రితం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించాడని పేర్కొన్నారు.వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .అక్కడి నుంచి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఉస్మానియా ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.మృతుడి అమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


## ఓటింగ్ శాతం పెంచేలా "ఐ ఓట్ ఫర్ షూర్"

- జూబ్లీహిల్స్ ఓటర్లలో చైతన్యం.. విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు



**హైదరాబాద్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** స్వీప్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా, వచ్చే నెల 11న జరగనున్న జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి ఓటర్లలో అవగాహన పెంచేందుకు "ఐ ఓట్ ఫర్ షూర్" పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమం ఎన్నికల అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా, పోలింగ్ తేదీతో కూడిన "ఐ ఓట్ ఫర్ షూర్" స్టికర్లు ను జీహెచ్ ఎం సీ సర్కిల్ ఆఫీస్, వార్డ్ ఆఫీసులు, జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫేర్ ప్రైస్ షాపులు, ఐసీడీఎస్ సెంటర్లు వద్ద అతికించారు. ఈ కార్యక్రమం ఓటర్లలో ఓటు హక్కుపై చైతన్యం, ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం. జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మార్గదర్శనం మేరకు స్వీప్ కార్యక్రమం కింద ఇప్పటికే అవగాహన ర్యాలీలు, ప్రజా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

## యాదవుల ఆత్మగౌరవ ప్రతీక సదర్ వేడుక



**హైదరాబాద్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** జియాగూడ న్యూ గంగా నగర్ గురు హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సదర్ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్వాన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మామిడి మాధవి హాజరై ఈ వేడుకను ప్రారంభించారు. యాదవుల ఆత్మగౌరవ ప్రతీక ఈ సందర్భంగా అని అన్నారు. తరతరాల నుంచి సాంప్రదాయకంగా వస్తున్న ఈ సదర్ కార్యక్రమాన్ని యాదవులు ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల వెల్లువలు చాటేలా సదర్ వేడుకలు హైదరాబాద్‌ల ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.